


# DD9 వార్త

తెలుగు దినపత్రిక

ఏ పనైనా కష్టపడితే
పూర్తవుతుంది. కలలుకంటూ
కూర్చుంటే అణువంతైనా
ముందుకు సాగదు
- భగవద్గీత

www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 159 | సోమవారం, 26, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-

# మున్సిపల్ ఎన్నికల వేళ అనూహ్య నిర్ణయం

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారు తున్నా యి. సీఎం రేవంత్ ఇప్పటికే మంత్రులకు జిల్లాల వారీగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు బాధ్యతలను అప్పగించారు. జిల్లాల పర్యటనలకు సిద్ధం అయ్యారు. బీజేపీ రాష్ట్ర ఇంఛార్జ్ లు హైదరాబాద్ లో మకాం వేసి మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ ని సమాయత్తం చేస్తున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పురపోరులో సత్తా చాటాలని భావిస్తోంది.మున్సిపల్ ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం తుది కసరత్తు చేస్తోంది. పార్టీలు సైతం కార్యాచరణ వేగవంతం చేసాయి. నేరుగా సీఎం రేవంత్ మున్సిపల్ ఎన్నికల కోసం జిల్లాల వారీగా కసరత్తు చేస్తున్నారు. అభ్యర్థుల ఖరారు నుంచి గెలుపు వరకు మంత్రులకు బాధ్యతలను సీఎం అప్పగించారు. జిల్లా పర్యటనల్లో వరాలు ప్రకటిస్తున్నారు. అటు పార్టీ హైకమాండ్ సైతం ఈ పుర పోరును సీరియస్ గా తీసుకుంది. ఈ ఫలితాలు మంత్రుల సమర్థతకు పరీక్షగా మారనున్నాయి. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో ఈ ఫలితాలు కీలకంగా మారనున్నాయి. కాగా, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ ఎస్.. బీజేపీ సైతం ఈ ఎన్నికల కోసం తమ వ్యూహాలను అమలు చేస్తున్నాయి. ఇందు కోసం తాజాగా మాజీ సీఎం కేసీఆర్ తో కేటీఆర్ సమావేశం అయ్యారు.కీలక నిర్ణయాలు కేసీఆర్ సూచనల మేరకు కేటీఆర్, హరీష్ మున్సిపల్ ఎన్నికల బాధ్యతలను స్వీకరించారు. తాజాగా...మున్సిపల్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ఇన్‌ఛార్జులను నియమించింది. ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాల్టీల వారీగా సమన్వయ కర్తల జాబితాను ప్రకటిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌కి సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## జల సంకల్పానికి మోదీ సలాం



**అనంతపురం :** కరవుతో కుంగిపోయిన ప్రాంతాల్లో కూడా... ప్రజల సంకల్పం ఉంటే మార్పు సాధ్యమని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కొరత సమస్యను తట్టుకుని నిలబడేందుకు చేపట్టిన స్వచ్ఛంద ప్రయత్నాలను ఆయన హృదయపూర్వకంగా ప్రశంసించారు. ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ 130వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు.వర్షపాతం తీవ్రంగా తగ్గిపోవడంతో అనంతపురం ప్రాంతంలో నీటి ఎద్దడి సాధారణ సమస్యగా మారిందని ప్రధాని గుర్తు చేశారు. అయితే, ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అక్కడి ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు పది కంటే ఎక్కువ చెరువులు, పేర్కొన్నారు.

## మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్.. జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం



**న్యూఢిల్లీ:** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రేపు(సోమవారం) జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం నాడు దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం నాడు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.భారతదేశ ప్రజాస్వామ్య జర్నీని వివరిస్తూ, పొందుపరిచి ఉన్నాయని అన్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు కవిత ఓపెన్ ఆఫర్



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల వేళ కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠా త్మకంగా మారుతున్నాయి. ఇదే సమయంలో కవిత నాయకత్వంలో జాగృతి సైతం ఎన్నికల బరిలో దిగేలా నిర్ణయం తీసుకుంది. పార్టీ గుర్తు ఖరారు చేసింది. కాగా, ఇప్పుడు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కవిత ఇచ్చిన ఓపెన్ ఆఫర్ రాజకీయంగా సంచలనంగా మారుతోంది.జాగృతి సంస్థ రాజకీయంగా ఎంట్రీ ఇస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్దమవుతోంది. ఈ సమయంలో కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ లో చేరనుందనే ప్రచారం పైన తీవ్రం గా స్పందించారు. తాను కాంగ్రెస్ లో ఎందుకు చేరుతానని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. మహేష్ గౌడ్ తన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు. మహేష్ గౌడ్ జాగృతి లో చేరాలని.. మంచి పోస్టు ఇస్తానని బంపరాఫర్ ఇచ్చారు.టార్గెట్ హరీష్‌కాగా, మరోసారి హరీష్ రావు లక్ష్యంగా కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సృజన్ రెడ్డికి కాం( టాక్టర్లు ఇప్పించింది ఆయన పెద్ద తిమింగలంగా మారటానికి హరీశ్‌రావునే కారణమని చెప్పారు. అదే సమయంలో సృజన్ రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా అంటూ ప్రశ్నించారు. హరీశ్‌రావు తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరమని వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవవ మానించటమేనని చెప్పుకొచ్చారు.కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారని... రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుందని ప్రశ్నించారు. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని ఆయన అంటున్నారని..

అంటే కేసీ ఆర్ పాలనపై కూడా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా అంటూ కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు బాధ అంతా
కమీషన్ల కోసమే
అని కవిత ఆరోపించారు.

## మందు బాబులకు అలర్ట్
# వైన్స్, బార్లు బంద్



**న్యూఢిల్లీ:** మద్యం ప్రియులకు అలర్ట్. దేశ గణతంత్ర వేడుకల సందర్భంగా జనవరి 26న మద్యం విక్రయాలకు పూర్తిస్థాయి బ్రేక్ పడనుంది. జాతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం రేపటి రోజును డ్రై డేగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో వైన్ షాపులు లిక్కర్ దుకాణాలు, బార్లు పూర్తిగా మూత పడనున్నాయి. ప్రజా శాంతి భద్రతలు, వేడుకల నిర్వహణ సజావుగా సాగాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.రిపబ్లిక్ డే రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎక్సైజ్ శాఖ ఈ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలను అతిక్రమించి మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో వైన్ షాపుల యజమానులు వినియోగదారులకు సమాచారం అందిస్తూ షాపుల వద్ద నోటీసులు ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి సంవత్సరం జాతీయ ప్రాముఖ్యత కలిగిన రోజుల్లో మద్యం అమ్మకాలను నిలిపివేయడం పరిపాటిగా కొనసాగుతోంది. గణతంత్ర దినోత్సవంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వంటి సందర్భాల్లో కూడా ఇదే విధమైన ఆంక్షలు అమలులో ఉంటాయి. ఈ నిర్ణయంతో ఒక్కరోజు పాటు మద్యం విక్రయాలకు విరామం లభించనుంది.డ్రై డే ముగిసిన అనంతరం జనవరి 27 నుంచి సాధారణంగా మద్యం విక్రయాలు పునఃప్రారంభం కానున్నాయి.

# సీఎం రేవంత్ కు హరీష్ అనూహ్య డిమాండ్



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోసం అటు ఎన్నికల సంఘం.. ఇటు రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ఒకటి, రెండు రోజుల్లోనే షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సమయంలోనే ఫోన్ ట్యాపింగ్, సింగరేణ్ గనుల వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. మూడు ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఈ సమయంలో సీఎం రేవంత్ కు బీఆర్ఎస్ ముఖ్య నేత హరీష్ అనూహ్య డిమాండ్ చేసారు.

ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా మాజీ మంత్రి హరీష్ కీలక వ్యాఖ్యలు చేసారు. సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే లబ్ధిదారుడని ఆరోపించారు. స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో సింగరేణి సంస్థపై భారం పెరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో స్కీంలు లేవు.. కానీ స్కాంలు పెరిగిపోయాయని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ కాదని.. రేవంత్‌రెడ్డి స్కాంల క్యాలెండర్‌ను తెచ్చారని హరీష్ వ్యాఖ్యానించారు. ఆంధ్రా నేతలతో రేవంత్‌రెడ్డి చేతులు కలిపి.. నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో అత్యుత్తమ హోదా పొందటానికి అందరికంటే ఎక్కువ అర్హత ఉన్న నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనేనని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. అంతటి అనుభవం ఉన్న భట్టి విక్రమార్క.. రేవంత్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం పనిచేయటం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి స్కాంపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని హరీష్ డిమాండ్ చేశారు.కాగా, డిప్యూటీ సీఎం భట్టి లబ్ధిదారుడా లేదా అనేది విచారణలో తేలుతుందని తెలిపారు. అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు గతంలో మంత్రులు రాజీనామా చేసేవారని ప్రస్తావిం చారు. సింగరేణి ఓబీ వర్క్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తెచ్చిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. తనకు లేఖ రాస్తే.. ముఖ్యమంత్రితో మాట్లాడుతానని భట్టి అనటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రేపో, మాపో తమకు మరో ప్రేమ లేఖ(సిట్ నోటీసు) వస్తుందని సెటైర్ వేసారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది బాగోతం బయట పడకుండా.. భట్టి రక్షిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ నేతల స్వార్థం కోసం వారికి అనుకూలంగా సింగరేణి విధనాలను మార్చారని ఆక్షేపించారు. 2018లోనే సైట్ విజిట్ సర్టిఫికెట్ ఉందని భట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో ఓబీ వర్క్ సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానమే లేదని స్పష్టం చేశారు. 2018 నుంచి 2024 వరకు అనేక ఓబీ వర్క్‌కు టెండర్లు జరిగాయని... వాటికి సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం లేదని ప్రస్తావించారు.


# ఏపీ ప్రభుత్వ సలహాదారు పదవి, మంతెన అనూహ్య నిర్ణయం



**అమరావతి :** ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ప్రభుత్వం తాజాగా ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. ప్రత్యేకంగా ఆశ్రమం నిర్వహణతో పాటుగా ఆరోగ్య పరమైన సూచనలు.. సలహాలు ఇవ్వటం ద్వారా మంతెన ప్రముఖ గుర్తింపు పొందారు. తాజాగా సీఎం చంద్రబాబు తో మంతెన సమావేశమయ్యారు. ఈ సమయంలో ప్రకృతి వైద్య సలహాదారుగా తన బాధ్యతల పైన చర్చించారు. అదే సమయంలో సలహాదారు హోదాలో తన నిర్ణయం ఏంటో వెల్లడించారు. ప్రకృతి వైద్య రంగంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అనుభవాన్ని వినియోగించుకునే ఉద్దేశంతో ప్రభుత్వం ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. డాక్టర్ రాజు రెండే ళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన విధానా లపై ప్రభుత్వానికి డాక్టర్ రాజు సలహాలు, సూచనలు అందించనున్నారు. మంతెన ఇప్పటికే అమరావతి సమీపంలో మంతెన ఆరోగ్యాలయం పేరుతో ప్రకృతి చికిత్సాలయం, పరిశోధన కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంతెన సత్యనారాయణ రాజు సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి డాక్టర్ మంతెన 35 సంవత్సరాల సేవలను ప్రశంసించారు. ప్రభుత్వం బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి సంజీవని ప్రాజెక్టు వంటి అనేక ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తోందని, ఈ ప్రయత్నంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు లాంటి నిపుణుల సలహాలు, సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అందువల్ల, యోగా, నాచురోపతి విభాగం నుంచి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించాలని ఆయన డాక్టర్ రాజు కు సూచించారు.

దీనికి స్పందనగా మంతెన తన అభిప్రా యాలను వెల్లడించారు. తాను ఏ హోదాలు, పోస్టులు తీసుకోకూడదనే నియమాన్ని పెట్టుకున్నానని వివరించారు. తాను వెనుక ఉండి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందిస్తానని, ప్రభుత్వ సహకారం ఉంటే తాను చేస్తున్న పనికి రెట్టింపు ఉత్సాహంతో, ఎక్కువ సమయాన్ని కేటాయించి సేవ చేస్తానని పేర్కొన్నారు. అయితే, హోదా లేకపోతే మాటలకు గౌరవం ఉండదని, ఆచరణలోకి వెళ్లదని, పదవిలో ఉండి చెబితే అమలుకు అవకాశాలు ఎక్కువగా ఉంటా యని ముఖ్యమంత్రి వివరించారు. దీనివల్ల ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో.. మంతెన తాను సలహాదారుగా ఉండాలంటే, క్యాబినెట్ హోదాతో వచ్చే ఏ సదుపాయాలనూ తాను తీసుకోనని స్పష్టం చేశారు. ఇందులో నెల జీతం, ప్రభుత్వ కారు, ఇతర ఖర్చులు, ఇంట్లో సహాయకుల జీతాలు, విమాన, రైలు టికెట్లు, కార్యాలయ సదుపాయాలు వంటివి ఏవీ స్వీకరించనని స్పష్టం చేసారు. చివరకు మంతెన అభిప్రాయాలకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

## తిరుమల కిటకిట, ఓకే రోజు ఏడు వాహనాల్లో
# శ్రీవారి దివ్య దర్శనం



**తిరుమల :** రథసప్తమి వేళ తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. శ్రీవారి సన్నిధిలో ఈ రోజు సూర్య జయంతి (రథసప్తమి) పర్వదినం ఘనంగా జరుగుతోంది. బ్రహ్మోత్సవంలా జరిగే అపురూప సందర్భం. శ్రీ మలయప్ప స్వామి వారు (కోనేటిరాయుడు) ఏడు విభిన్న వాహనాలపై (సప్త వాహన సేవలు) తిరుమాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దివ్య దర్శనం అందిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రముఖ ఆలయాల్లోనూ రథసప్తమి వేడుకలు కొనసాగుతున్నాయి.తిరుమలలో రథసప్తమి ఒక చిన్న బ్రహ్మోత్సవంలా జరిగే అపురూప సందర్భం. స్వామి వారి దర్శనం కోసం నిన్న సాయంత్రం నుంచే భక్తులు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉన్నారు. టీటీడీ అధికారులు భక్తులకు అన్నప్రసాదం, పానీయాలు పంపిణీ చేస్తున్నారు. గ్యాలరీలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ ఉదయం 5:30 గంటలకు సూర్యప్రభ వాహన సేవతో స్వామివారి సేవలు ప్రారంభమయ్యాయి. సూర్యోదయ సమయంలో సూర్యప్రభపై శ్రీవారిని దర్శించడం భక్తులకు అద్భుత అనుభూతిని కలిగించింది. తర్వాత చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హంస వాహనం, అశ్వ వాహనం, గజ వాహనం వంటి వాహనాలపై స్వామి వారు ఈ రోజు ఊరేగుతారు. రాత్రి 8:00 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో ఈ దివ్య వాహన సేవలు ముగుస్తాయి. ఈ వేడుక నేపథ్యంలో ఆలయ మహద్వారం నుంచి స్వామివారి సన్నిధి వరకు వర్ణరంజిత పుష్పాలు, విద్యుత్? దీపాలతో అలంకరించారు. ఇందుకు పది టన్నుల సంప్రదాయ పువ్వులు వినియోగించారు.పెరిగిన భక్తుల రద్దీస్వామివారు విహరించనున్న తిరువీధుల్లో సకల ఏర్పాట్లు చేపట్టారు.

# జాతీయ ఓటర్ దినోత్సవానికి అర్థవంతమైన వైద్య సేవ

**- ప్రజాస్వామ్యానికి దంత వైద్యుడి సేవ -- 'మన ఓటు మన బాధ్యత'కు డాక్టర్ జీవన్ చాటింపు**



**బాన్సువాడ, జనవరి 25(డిడి9 వార్త):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రుక్మిణి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల డ ఇంప్లాంట్ సెంటర్ విశేష పాత్ర పోషిస్తోంది. వైద్య సేవలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను భుజాన వేసుకున్న ఈ దంత వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ అచ్చు కట్ల జీవన్ పలు సంవత్సరాలుగా "మన ఓటు -- మన హక్కు, మనందరి బాధ్యత" అనే నినాదంతో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది కూడా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ రుక్మిణి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలలో ఉచిత దంత పరీక్షలు నిర్వహిస్తూ ప్రజల్లో ఓటింగ్?పై ఆసక్తి పెంపొందించే వినూత్న ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవన్ మాట్లాడుతూ,"ఓటు హక్కు కేవలం ఒక హక్కు మాత్రమే కాదు... అది ప్రతి పౌరుడి బాధ్యత. ఓటు ద్వారా మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకుంటాం. యువతతో పాటు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటింగ్?లో పాల్గొనాలి" అని పిలుపునిచ్చారు. వైద్య వృత్తితో పాటు సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఒక వైద్యుడు ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. వైద్యం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతూ, అవగాహన ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా డాక్టర్ జీవన్ చేపడుతున్న ఈ కార్యక్రమం జాతీయ ఓటర్ దినోత్సవానికి మరింత అర్థవంతతను చేకూర్చింది.

# సర్పంచ్ ఆధ్వర్యంలో రహదారిపై మట్టి తొలగింపు -- వాహనదారులకు ఊరట



**బాన్సువాడ,జనవరి 25(డిడి9 వార్త):** బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం బీర్కూర్--బాన్సువాడ ప్రధాన రహదారిపై పేరుకుపోయిన మట్టిని సర్పంచ్ ధర్మతేజ ఆధ్వర్యంలో తొలగించారు. ఇటీవల వరి నాట్ల సీజన్ ప్రారంభం కావడంతో కేజీ వీల్ ట్రాక్టర్లు అధికంగా రహదారిపైకి రావడంతో రోడ్లపై మట్టి పేరుకుపోయి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. గ్రామ పరిశుభ్రతను లక్ష్యంగా పెట్టుకొని గ్రామంలోని రహదారులపై చెత్త, చెదారం తొలగించే కార్యక్రమాలను చేపట్టారు. ఈ క్రమంలో బీర్కూర్--బాన్సువాడ రహదారిపై పేరుకుపోయిన మట్టిని పూర్తిగా తొలగించడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మతేజతో పాటు ఈవో గంగారం, పంచాయతీ సిబ్బంది ప్రవీణ్,నాయకులు కొర్రి కృష్ణ, శివకుమార్ యాదవ్, సాయికుమార్, చామకూర రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొలం గిరిజనులకు దుప్పట్ల పంపిణీ




**డిడి9 వార్త గుడిహత్నూర్** మండలంలోని సోమర్ పెట్ గ్రామంలో ధృతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో. శనివారం ఆదివాసి కొలం గిరిజనులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ ముఖ్య అతిథిగా హాజరై 70 కొలం గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో ముందుండి సేవా భావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధృతి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ పస్తాపూరే బాలాజీ, సర్పంచ్ మాడావి కేశవ్,ద్రోణాచారి , గ్రామ పటేల్ తదితరులు పాల్గొన్నారు. గిరిజనులకు సహాయం అందించిన ధృతి వెల్ఫేర్ సొసైటీని గ్రామస్తులు అభినందించారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**బాన్సువాడ, జనవరి 25(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణానికి చెందిన గూడెం గల్లిలో నివాసం ఉంటున్న బల్చుకుని చిన్న గంగారం (47) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు చిన్న గంగారం తండ్రి గంగారాం వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుండేవాడు. పొలాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సుమారు నాలుగు సంవత్సరాల క్రితం కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టడంతో అప్పులు అయ్యాయి. అప్పటినుంచి పంటలు సరిగా పండకపోవడంతో అప్పులు మరింతగా పెరిగాయి. ఈ ఆర్థిక ఇబ్బందుల కారణంగా తీవ్ర మనోవేదనకు గురైన చిన్న గంగారం జీవితం మీద విరక్తి చెంది, తన వ్యవసాయ పొలంలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతుని భార్య సవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్బంగార్యాలీ, అవగాహన





**బజార్ హత్నూర్, జనవరి, 25(డిడి9వార్త న్యూస్):-** బజార్హత్నూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజు జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులతో మండలములో ర్యాలీ చేపట్టారు. ప్రతిఒక్కరు ఓటుపై అవగాహనా కల్గి ఉండాలని బజార్హత్నూర్ తహసీల్దార్ శ్యామ్ సుందర్ ఈ మేరకు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమం కువచ్చినఅధికారులు, వయోజనులు, విద్యార్థులతో 'ఓటర్ల ప్రతిజ్ఞ'నుచేయించారు. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ తహసీల్దార్ శ్యామ్ సుందర్, ఆర్ ఐ నూర్ సింగ్,రెవిన్యూ సిబ్బంది,పాఠశాల ప్రధానఉపాధ్యా యులుజె. భూమన్న, మండలంలోని భూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ) లు,అధ్యాపక,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ








**కామారెడ్డి,జనవరి 25(డిడి9 వార్త):** జాతీయ ఓటర్ దినోత్సవం--2026ను పురస్కరించుకుని ఆదివారం కామారెడ్డి జిల్లాలో ఘనంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాం సాగర్ చౌరస్తా నుంచి బస్ స్టాండ్ వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ పాల్గొని ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ఈ ర్యాలీలో తహసిల్దార్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్, జిల్లా క్రీడల అధికారి, ఆర్?కే కాలేజీతో పాటు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎన్సీసీ క్యాడ్లె, పీడీ మేప్మా సిబ్బంది, ఐకెపి మహిళలు, బీ.ఎల్.ఓలు, వివిధ కళాశాలల విద్యార్థులు, వాకర్స్ అసోసి యేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రతి అర్హుడైన ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని అధికారులు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి

**- సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిసెట్టి**










**బాన్సువాడ, జనవరి 25(డిడి9 వార్త):** ఆదివారం భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవం మరియు 16వ జాతీయ ఎన్నికల దినోత్సవం సందర్భంగా బాన్సువాడలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి ఆధ్వర్యంలో, సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవ హారం ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సందేశం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచడం, ఓటు హక్కు విలువను గుర్తుచేయడం ముఖ్య లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు.

# కామారెడ్డి పట్టణంలో కోటి రూపాయలతో బీటీ రోడ్ల ప్రారంబించిన - షబ్బీర్ అలీ









**కామారెడ్డి జిల్లా, జనవరి 25(డిడి9 వార్త):** కామారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ ప్రజలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్త రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఎలక్టర్స్ ఫోటో ఐడెంటిటీ కార్డుల పంపిణీ, వ్యాసరచన పోటీ విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం








**కామారెడ్డి, జనవరి 25(డిడి9 వార్త):** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొని, 18 సంవత్సరాలు నిండిన యువతను అధికారికంగా ఓటర్లుగా నమోదు చేసుకునే ఉద్దేశంతో 10 మందికి ఎలక్టర్స్ ఫోటో ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హుడైన యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, యువత చురుకైన భాగస్వామ్యం దేశ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజయం సాధించిన విద్యార్థులు, యువతకు సర్టిఫికెట్లను అదనపు కలెక్టర్ అందజేశారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షాదీ ఖానా కు నిధులు మంజూరు చేయండి



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో: (డిడి9వార్త న్యూస్)** హైదరాబాద్ లో మైనారిటీ అండ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజారుద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బోథ్ మజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గతంలో శాసనసభ్యులుగా వున్నప్పుడు ఇచ్చోడా మండలం లో షాదీఖానా కోసం గత ప్రభుత్వం లో మంజూరు చేసారు కానీ దానికి నిధులు మంజూరు కాలేదు కావున షాదీఖానా కు నిధులు మంజూరు చేయాలనీ విన్నపం చేయగా 3 కోట్ల 60 లక్షలు త్వరలో నిధులు మంజూరు కు సానుకూలంగా స్పందించారు మైనార్టీ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రివర్యులు అజారొద్దిన్ బోథ్ మాజీ శాసనసభ్యులు శ్రీ రాథోడ్ బాపురావు వారికి ధన్యవదలు తెలుపడం జరిగింది

# మద్యానికి బానిసై పురుగుల మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య

**బాన్సువాడ, జనవరి 25(డిడి9 వార్త):** మద్యానికి బానిసై పురుగుల మందు త్రాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...తడకోల్ గ్రామం రాజారాం దుబ్బకు చెందిన కప్పరి రమేష్ (33), కూలి పనిచేసేవాడు రమేష్ మద్యానికి బానిసై తరచూ కుటుంబ సభ్యులతో గొడవ పడుతూ ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే క్రమంలో సుమారు మూడు నెలల క్రితం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా, కుటుంబ సభ్యులు అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మళ్లీ బుధవారంరోజు మద్యం మైకంలో గుర్తుతెలియని పురుగుల మందు త్రాగాడు. వెంటనే చికిత్స నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నిజాంబాద్?కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. మృతుని భార్య కప్పరి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు బాన్సువాడ పోలీసులు తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు కీలక అలర్ట్!



**బజార్ హత్నూర్, జనవరి 25(డిడి9వార్త న్యూస్):-** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం వేతన చెల్లింపులపై కొత్త నిబంధనలు అమలు చేస్తోంది. ఇకపై ప్రైవేట్ బ్యాంకు / గ్రామీణ బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ కావు. కేవలం జాతీయాకృత బ్యాంకులు, పోస్టాఫీసు ఖాతాల్లో మాత్రమే అమౌంట్ జమ అవుతుంది. గ్రామీణ బ్యాంకుల్లో అకౌంట్లు ఉన్న కూలీలు తప్పనిసరిగా జాతీయికృత, పోస్ట్ ఆఫీస్లలో కొత్త ఖాతాలు తెరవాలి.

# బోథ్ లో కాంగ్రెస్ పార్టీ భారీగా చేరికలు

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :(డిడి9 వార్త న్యూస్)** బోథ్ లోని న్యూ కాలనీ ప్రజల సమస్యలను తీర్చడానికే ప్రజలకు బాధ్యతాయుతమైన పాలన అందించడం కాంగ్రెస్ పార్టీ కె సాధ్యమని న్యూ కాలనీకి చెందిన దాదాపు 65 మంది వివిధ వర్గాల ప్రజలు బోథ్ నియోజకవర్గ ఇన్?చార్జ్ ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ వార్డు సభ్యులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఈ కార్యక్రమానికి మరింత రాజకీయ ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ మాట్లాడుతూ, “బీఆం?ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది శూన్యం. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను రద్దు చేసి ప్రజలను మోసం చేసింది. ప్రజల సమస్యలను పట్టించుకోని పాలనకు ఇది ప్రజల తిరస్కారం. ప్రజల గుండె చప్పుడు వినే పార్టీ కాంగ్రెస్ మాత్రమే” అని అన్నారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, మాజీ సర్పంచ్ నర్సింహా దాస్, ఆత్మ డైరెక్టర్ రహీం, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ మలయాల అంజయ్య, అందూర్ సర్పంచ్ పృథ్వి, మార్కెట్ డైరెక్టర్ అబుద్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్, ఉప సర్పంచ్ విజయ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బోజన్న, షకీర్, ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి, ఉమేష్ జాదవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాగ్ధారి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

**ఐక్యమత్యంతో అన్ని సాధించవచ్చు**
**నేను సర్కార్ బడి లోనే చదువుకున్న**
**అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిల్. జాదవ్**




**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( డిడి9వార్త న్యూస్)** నెరడిగొండ మండలంలోని వాగ్ధారి గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో కమిటిహాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలతో భూమి పూజ చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గుస్సాడీ దండోరా షెడ్డును ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ వాగ్ధారి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, ఐక్యమత్యంతో అన్ని సాధించుకోవచ్చున్నారు. గ్రామాని కి అవసరమైన సూది నుంచి షెడ్డు వరకు అన్ని అందిస్తానని అన్నారు. అర్హులైన పేదలకు కచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తాన ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాదవ్ విజయ్, ఉప సర్పంచ్ సోయం లక్ష్మణ్ గార్లతో పాటు మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, మోట్టే కిరణ్, అబ్దుల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా కలప నిల్వచేస్తే కఠిన చర్యలు తప్పవు



**ఆదిలాబాద్ బ్యూరో :( డిడి9 వార్త న్యూస్)** ఆక్రమంగా కలప నిలువ ఉంచారని సమాచారంతో అటవీ శాఖ అధికారులు గురువారం గుడిహత్నూర్ మండలంలోని చింతగూడ గ్రామంలో ఇచ్చోడ అటవీ డివిజనల్ అధికారి చిన్న విశ్వనాథ బూసి రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా కొంతమంది ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన కలప ను అటవీ అధికారులు జప్తు చేసి ప్రభుత్వ టింబర్ డిపో ఇచ్చోడకు తరలించి వారిపై కేసు నమోదు చేసినారు ఆక్రమంగా నిలువ ఉంచిన కలప మొత్తం 122/1.506ఎవ్ మరియు విలువ రూ: 1,60,876 ఉన్నట్లు అటవీ డివిజనల్ అధికారి తెలిపారు ఎవరైనా ఆక్రమంగా కలప నిలువ ఉంచినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని అటవీ డివిజనల్ అధికారి చిన్న విశ్వనాథ బూసిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ఎవరికైనా కలప కావాల్సినట్లయితే ఇచ్చోడ ప్రభుత్వ కలప డిపో లో 10% రాయితీ కల్పిస్తున్నామన్నారు మరియు పురాతన ఇంటి యొక్క కలప అయితే అటవీ డివిజనల్ అధికారి వద్ద తప్పకుండా అనుమతి తీసుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో ప్రణయ్ ఎఫ్ఆర్ఓ బోద్ ,ప్రవీణ్ మహాజన్ డిప్యూటీఆర్ఓ, ఇబ్రహీం షరీఫ్ డిప్యూటీఆర్వో ఇమ్రాన్ ఎఫ్ ఎస్ ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పేరిట కాంగ్రెస్ రిబ్బన్ కటింగ్ రాజకీయాలు

**- ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకున్న బీఆర్ఎస్ శ్రేణులు**
**- గో బ్యాక్ నినాదాలతో హోరు**




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలో అధికార కాంగ్రెస్ పార్టీ తీరుపై నిరసన జ్వాలలు ఎగిశాయి. అభివృద్ధిని విస్మరించి, కేవలం గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే సుదర్శన్?రెడ్డిని బీఆర్?ఎస్? శ్రేణులు అడ్డుకున్నాయి. శనివారం పట్టణంలో పర్యటించేందుకు వచ్చిన ఎమ్మెల్యే కాన్వాయ్‌ను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్? యాదవ్? నేతృత్వంలో కార్యకర్తలు ముట్టడించారు. గో బ్యాక్ సుదర్శన్ రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించడంతో పట్టణంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్? ప్రభుత్వం బోధన్? పట్టణ ప్రగతిని పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ హయాంలో మంజూరై, పూర్తయిన పనులకే ఇప్పుడు మళ్లీ ప్రారంభోత్సవాలు చేయడం రాజకీయ దౌర్భాగ్యమని మండిపడ్డారు. కొత్తగా ఒక్క అభివృద్ధి పనిని కూడా పట్టాలెక్కించలేని ప్రభుత్వం, పాత పనులకు రంగులేసి క్రెడిట్ కొట్టేయాలని చూడటం సిగ్గుచేటని దుయ్యబట్టారు. నిరసనకారులు కాన్వాయ్‌ను చుట్టుముట్టడంతో పోలీసులు రంగంలోకి దిగి ఆందోళనకారులను బలవంతంగా ఈడ్చిపారేశారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్?ఎస్? కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ప్రజా సమస్యలను గాలికొదిలేసి, కేవలం ఆర్భాటాలకే పరిమితమవు తున్న ఎమ్మెల్యే తీరును నిరసనకారులు ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ మొద్దునిద్ర వీడే వరకు తమ పోరాటం ఆగేది లేదని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.

# గణతంత్ర వేడుకలకు ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం.



**న్యూ ఢిల్లీ జనవరి 24,(డి డి 9వార్త న్యూస్):-**
గణతంత్ర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలోనిర్వహించేందుకు దేశ రాజధాని ఢిల్లీలో అధికారులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. వేడుకలు జరిగే కర్తవ్యపథ్?లో ఢిల్లీ పోలీసులు, పారామిలిటరీ దళాలు భారీగా మోహరించాయి.భద్రతా కారణాల దృష్ట్యా కర్తవ్యపథ్? పరిసరాల్లో జరుగుతున్న సెంట్రల్? విస్టా ప్రాజెక్టు నిర్మాణ పనులను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఎర్రకోట సమీపంలో నవంబర్?లో జరిగిన కారు బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో ఈసారి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.ఈసారి స్నైపర్ల సంఖ్యను రెట్టింపు చేయడంతో పాటు ప్రతి భవనం వద్ద యాంటీ డ్రోన్? బృందాలను నియమించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం వంటిది : తహసీల్దార్ శశిభూషణ్



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ శశిభూషణ్ పిలుపునిచ్చారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఓటు ప్రాముఖ్యతపై గ్రామంలో అవగాహన కల్పించారు.. ఈ




సందర్భంగా తహసీల్దార్ శశిభూషణ్ మాట్లాడుతూ..18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి. అర్హులైన వారు ఓటు హక్కుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక నమోదు కార్యక్రమాలు చేపడుతోంది. ఓటు వేయడం అనేది కేవలం హక్కు మాత్రమే కాదు, అది మన భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత అని గుర్తు చేసారు. కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు గ్రామానికి చెందిన ఒక సీనియర్ ఓటరును తహసీల్దార్ ప్రత్యేకంగా సన్మానించారు. దశాబ్దాలుగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారి అనుభవం యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న యువ ఓటరును కూడా సత్కరించి, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ దాడి నలుగురు అరెస్ట్



**నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
నిజామాబాద్ నగరంలోని తిరుమల టాకీస్ రోడ్డులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు శనివారం మెరుపు దాడి చేశారు. పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ (ఇంచార్జ్) మస్తాన్ అలీ సూచనలతో ఇన్?స్పెక్టర్ డి.సాయినాథ్, ఎస్సై గోవింద్ తమ సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు. ఒక గదిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.10 వేల 350 నగదుతో పాటు 4 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమి త్తం నిందితులను, సొత్తును నాలుగో పట్టణ పోలీ స్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు తెలిపారు.

# రథసప్తమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



**- సూర్యప్రభ వాహనంపై స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి**

**బాన్సువాడ, జనవరి 25(డిడి9 వార్త:**
బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రథసప్తమి సందర్భంగా స్వామివారిని మాడవీధుల్లో సూర్యప్రభ వాహనంపై ఘనంగా ఊరేగించారు. ఈ ఊరేగింపులో తిమ్మాపూర్ కోలాట బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించగా, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఊరేగింపులో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం బాన్సువాడ పట్టణంలోని 6వ, 7వ, 13వ వార్డుల్లో పర్యటించిన పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డితో కలిసి వార్డు ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డునుండి సమర్థవంతమైన నాయకులను ప్రజలే ఎన్నుకోవాలని, అలాంటి నాయకులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. భారీ మెజారిటీతో గెలిపిస్తే, రానున్న రోజుల్లో వార్డులూ, పట్టణం మరింత అభివృద్ధి సాధించగలవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో బీర్కూర్ మండల మరియు బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, తిమ్మాపూర్ ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నర్సింగ్ పల్లి లో రథసప్తమి వేడుకలు సూర్యప్రభ వాహనంపై శ్రీవారి ఊరేగింపు



**నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :** ఇందూరు తిరుమల క్షేత్రమైన నర్సింగ్ పల్లి ఆలయంలో రథసప్తమి వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. లోకబాంధవుడైన సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించిన పవిత్ర దినాన్ని పురస్కరించుకుని, స్వామివారిని పల్లకిలో ఊరేగించారు. సప్తాశ్వారూఢుడై స్వర్ణ రథంపై భక్తకోటికి దర్శనమిచ్చే సూర్యప్రభ వాహన సేవను భక్తులు కనులారా వీక్షించి తరించారు. ఈ సందర్భంగా అర్చకులు రోహిత్ కుమార్ ఆచార్య మాట్లాడుతూ.. సర్వమానవాళి ఆరోగ్యం, అష్టైశ్వర్యాల కోసం ఈ వేడుకను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి శక్తులు రైతులకు అనుకూలించి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు విజయ స్వామి, అనిల్ స్వామి, భాస్కర్, రాజేశ్వర్, నర్సారెడ్డి, రమేష్, నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యానికి వెన్నుదన్నుగా నిలుద్దాం అనుబంధాలను కాపాడుకుందాం

**- విజయసాయి పాఠశాల ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవం**

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
కనుమరుగవుతున్న మానవ సంబంధాలను గుర్తుచేస్తూ, పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యంగా బోధన్? పట్టణంలోని శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాల హాస్టల్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జామ ప్రకాష్ నారాయణ మాట్లాడుతూ.. కుటుంబంలో తాతయ్యలు, అమ్మమ్మలే అసలైన మార్గదర్శకులని కొనియాడారు. వారి నుంచి ప్రేమ, సహనం, త్యాగం వంటి గొప్ప విలువలను విద్యార్థులు నేర్చుకోవాలని సూచించారు. వృద్ధులను నిరాదరించడం కాదని, వారిని గౌరవించి అక్కున చేర్చుకున్నప్పుడే సమాజం బాగుపడుతుందని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్? ఎస్. కృష్ణ మోహన్ మాట్లాడుతూ.. ప్రస్తుత యాంత్రిక జీవనంలో పిల్లలు పెద్దల పట్ల




కనీస గౌరవం లేకుండా పెరుగుతుండటం ఆందోళనకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం చదువు, ర్యాంకులే పరమావధి కాకుండా, విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని పేర్కొన్నారు. అందుకే గత మూడు సంవత్సరాలుగా ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, విద్యార్థుల్లో సేవాభావం, సంస్కారాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ పెద్ద లకు పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు. ఈ దృశ్యం అక్కడి వారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు, విద్యా ర్థులు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కానిస్టేబుల్ సౌమ్య చికిత్సకు రూ.10 లక్షల మంజూరు

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి.. నిమ్స్?లో మెరుగైన వైద్యం**

**నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
విధి నిర్వహణలో గంజాయి స్మగ్లర్ల ఘాతుకానికి గురై, ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ గజూల సౌమ్య వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తక్షణ సాయం ప్రకటించింది. సౌమ్య చికిత్స కోసం రూ.10 లక్షల నిధులను మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి నిజామాబాద్ శివారులోని మాధవనగర్ వద్ద ఎక్సైజ్ సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గంజాయి తరలిస్తున్న నిందితులు పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో తమ కారుతో కానిస్టేబుల్ సౌమ్యను బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. మొదట నిజామాబాద్?లోని ప్రైవేటు ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందించిన అనంతరం, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. సౌమ్య ఆరోగ్య పరిస్థితిని కలెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. బాధితురాలికి అత్యుత్తమ వైద్యం అందించాలని నిమ్స్ వైద్యులను కోరారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు ఆయుధం కావాలి : సబ్ కలెక్టర్ వికాస్ మహతో

**- బోధన్‌లో ఘనంగా 16వ జాతీయ ఓటరు దినోత్సవం**

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు సంక్రమించిన ఓటు హక్కు అత్యంత కీలకమని, దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకున్నప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వెలుస్తుందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ విట్టల్ లు పేర్కొన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన విద్యార్థుల ర్యాలీని అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ



పొడవునా విద్యార్థులు ఓటు ప్రాముఖ్యతను చాటిచెప్పేలా నినాదాలు చేస్తూ అంబేద్కర్? చౌరస్తా వరకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. యువత రాజకీయ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఏ రకమైన ప్రలోభాలకు లొంగకుండా, కుల మతాలకు అతీతంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటు వేస్తామని విద్యార్థులు, యువకులు ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్? విట్టల్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం ఉండాలని, ఆ దిశగా రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నోటిఫికేషన్‌కు సర్వం సిద్ధం

- రెండ్రోజుల్లోనే ప్రకటన వచ్చే అవకాశం : మంత్రి ఉత్తమ్
- ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికల నగారా
- పార్టీ విధేయులకే టికెట్లు.. అసమ్మతి నేతలకు హెచ్చరిక

**నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మరో రెండు రోజుల్లోనే దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ వెలువడనుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, జిల్లా ఎన్నికల ఇన్?ఛార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని వంశీ హోటల్?లో నిర్వహించిన నిజామాబాద్ అర్బన్, బోధన్, ఆర్మూర్ మున్సిపాలిటీల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపాలిటీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, పార్టీ శ్రేణులు నేటి నుంచే ఎన్నికల రంగంలోకి దూకాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఉత్తమ్ పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు దొడ్డు బియ్యం ఇస్తే.. తాము రూ. 13,600 కోట్ల వ్యయంతో 3.17 కోట్ల మందికి నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నట్లు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని, కొత్త రేషన్ కార్డుల మంజూరుతో అర్హులైన పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. టికెట్ల కేటాయింపులో పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన




సర్వేల ఆధారంగానే పార్టీ విధేయులకు, అనుభవజ్ఞులైన నాయకులకు టికెట్లు దక్కుతాయి. టికెట్ రాని వారు పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలి. క్రమశిక్షణ తప్పి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బిజెపి నాయకులు కేవలం దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్ నగరాన్ని స్మార్ట్ సిటీగా మార్చడంలో బిజెపి నాయకులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. రెండేళ్లలో 85 వేల ఉద్యోగాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ప్రతి కార్యకర్త ప్రభుత్వ విజయాలను గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు పాల్గొని ఎన్నికల వ్యూహంపై చర్చించారు.

# ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో కండువా కప్పుకున్న కార్యకర్తలు



**నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
రానున్న మున్సిపల్ ఎన్నికల వేళ నిజామాబాద్ నగరంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నగరంలోని 37వ డివిజన్?కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. హైదరాబాద్?లోని తన నివాసంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ వారిని కలుసుకోగా ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత పథకాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై అనేకమంది బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. డివిజన్ల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ యంత్రాల పంపిణీ

- వరికి బదులు వాణిజ్య పంటలు పండించాలి
- మార్కెట్ కమిటీలో యంత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు రాయితీపై మంజూరైన వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాగు ఖర్చును తగ్గించుకుని, దిగుబడిని పెంచుకోవడానికి రైతులు ఆధునిక



యంత్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా, మార్కెట్?లో మంచి డిమాండ్ ఉన్న వాణిజ్య పంటల సాగు వైపు దృష్టి సారించాలి. దీనివల్ల అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బోధన్ చక్రేశ్వరాలయంలో రథసప్తమి వేడుకలు



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం బోధన్ పట్టణం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. పట్టణంలోని చారిత్రక చక్రేశ్వరాలయంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యభగవానుడు తన రథాన్ని ఉత్తరాయణానికి మళ్లించే ఈ పవిత్ర దినాన, తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సూర్య నమస్కారాలు, ఆదిత్య హృదయ పారాయణాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. చక్రేశ్వరాలయంతో పాటు పట్టణంలోని ఇతర శివాలయాలు, వైష్ణవాలయాల్లోనూ రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఏటా నిర్వహించే ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పునీతులయ్యారు.

# 'భిన్నత్వంలో ఏకత్వమే మన బలం'.. గణతంత్ర దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము.

**న్యూ ఢిల్లీ, జనవరి 25(డిడి9వార్త న్యూస్ ):-**
దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. విదేశీ పాలన సంకెళ్ల నుంచి భారతావనిని విముక్తి చేసేందుకు ప్రాణత్యాగం చేసిన వీరులకు ఆమె ఘన నివాళులర్పించారు.బిఆదివారం రాత్రి ప్రసంగిస్తూ, మన సైనిక దళాల సన్నద్ధత పట్ల విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రయాణం, రాజ్యాంగ విలువలు, పౌరుల బాధ్యతలను గుర్తుచేస్తూ, సంపన్నమైన, స్వావలంబన కలిగిన భవిష్యత్ భారతాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వం మన బలం అని, సమ్మిళిత వృద్ధి ద్వారానే దేశం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. మన స్వాతంత్ర్య పోరాటం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కాదని, అది దేశ విధిరాతను మార్చిన మహత్తర ఘట్టమని అభివర్ణించారు. రేపటి వేడుకలను



స్వదేశంలోనూ, విదేశాల్లోనూ ఉన్న భారతీయులంతా ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి భారత్ తన భవిష్యత్తును స్వయంగా లిఖించుకోవడం ప్రారంభించిందని రాష్ట్రపతి గుర్తుచేశారు. రాజ్యాంగం అమలులోకి రావడంతోనే భారత్ నిజమైన ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద గణతంత్ర రాజ్యానికి మన రాజ్యాంగమే పునాది అని, ఇందులో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణవాయువులాంటివని చెప్పారు. రాజ్యాంగ నిర్మాతలు అందించిన ఈ విలువల వల్లే జాతీయతా భావం, దేశ సమగ్రత బలంగా వేళ్లూనుకున్నాయని ఆమె వివరించారు.

# మీ బర్త్‌డేను వీరిలా సెలబ్రేట్ చేసుకోండి - నలుగురికి ఆనందాన్ని పంచండి!




: పుట్టినరోజు వేడుకలు అంటే ఆనందపడని చిన్నారులు ఎవరుంటారు? కొందరైతే ఆ రోజును పండగలా చేయాలని తమ తల్లిదండ్రులతో మారాం చేస్తుంటారు. స్నేహితుల సమక్షంలో కేక్ కట్?చేసి, చాక్లెట్లు, స్వీట్లు పంచుతారు. విందు ఇస్తే గానీ మరికొంతమంది చిన్నారులకు పుట్టినరోజు అనిపించదు.అయితే అలాంటి పిల్లలు, తల్లిదండ్రులకు భిన్నంగా హంగు, ఆర్భాటాలకు దారి లేకుండా కొంతమంది పుట్టిన రోజును జరుపుతున్నారు. వేడుకలకు అయ్యే నగదును సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారు. తమ పుట్టిన రోజు ఇతరులకు పండుగ అవ్వాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. పిల్లల్లో చిన్ననాటి నుంచే సేవాభావాన్ని అలవరస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.వాహనదారుల రక్షణకు హెల్మెట్లు : నిజామాబాద్ జిల్లా గూపన్?పల్లిలో నివాసం ఉంటున్న బిన్నీ తన కుమార్తె అద్విక పుట్టిన రోజును ఘనంగా నిర్వహించడం లేదు. దీనికి బదులుగా వేడుకలకు అయ్యే సొమ్మును మరో రకంగా వినియోగిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. ఒక్కో సంవత్సరం ఒక్కో సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కాగా బైక్?లపై ప్రయాణించేవారు హెల్మెట్? లేక మరణిస్తున్నారని బెన్నీ గమనించారు. దీంతో తన కుమార్తె పుట్టినరోజున వారి భద్రతకు సాయం చేయాలని తలచారు. దీంతో గత సెప్టెంబరు 2న అద్విక పుట్టనరోజును పురస్కరించుకుని 60 మంది వాహనాదారులకు 60 హెల్మెట్లను అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. చిన్నారి, వారి తల్లిదండ్రులను పోలీసులు, ఇతరులు అభినందిస్తున్నారు.చైత్రవనం చేయాలని : అటవీ శాఖ బీట్? అధికారి సుసీల్?కుమార్, బ్యాంకు ఉద్యోగి అన్నపూర్ణ దంపతులకు మొదటి నుంచి మొక్కలు నాటడం, వాటిని పోషించడం అంటే చాలా ఇష్టం. దీంతో తన కుమార్తె పుట్టిన రోజును ఘనంగా జరపకుండా ఆమెతో మొక్కలు నాటుతూ, తన కుమార్తెతో నాటిస్తూ పర్యావరణ స్పృహ కల్పిస్తున్నారు. ఐదేళ్ల చిన్నారి చైత్ర పుట్టిన రోజు అయిన జూన్? 20న మాక్లూర్? మండలం చిన్నాపూర్? దగ్గరలోని అరణ్య అర్బన్? పార్కులో ప్రతి సంవత్సరం మొక్కలు నాటిస్తున్నారు. కాగా ఇప్పటి వరకు ఆమెతో 50కి పైగా వివిధ రకాల మొక్కలను నాటించారు. భవిష్యత్తులో ఆమె పుట్టినరోజున మరికొన్ని మొక్కలు నాటిస్తూ పార్కును చైత్రవనంగా తీర్చిదిద్దాలనేదే వారి లక్ష్యం అని ఆమె తల్లిదండ్రులు అంటున్నారు.

# నలుగురు స్మగ్లర్లపై హత్యాయత్నం కేసు

**నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
నిజామాబాద్ శివారులోని మాధవనగర్ వద్ద విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుల్?ను కారుతో ఢీకొట్టి ప్రాణాపాయం కలిగించిన ఘటనలో నలుగురు గంజాయి స్మగ్లర్లపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు నిజామాబాద్ రూరల్ ఎస్?హెచ్?ఓ శ్రీనివాస్ ఆదివారం వెల్లడించారు. శుక్రవారం రాత్రి ఎక్సైజ్ సిబ్బంది మాధవనగర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, గంజాయి తరలిస్తున్న నిందితులు పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారు తమ కారుతో కానిస్టేబుల్?ను ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టి పరారయ్యారు. ఎక్సైజ్ సీఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. నిందితులను నిర్మల్?కు చెందిన సోఫియాన్, సోహెల్, రహిల్, మతీన్?లుగా గుర్తించారు. వీరిలో సోహెల్, రహిల్ అనే ఇద్దరు నిందితులను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకోగా, మిగిలిన సోఫియాన్, మతీన్ పరారీలో ఉన్నారని వీరి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు వెల్లడించారు.

# ఓటుపై చైతన్యం.. రెంజల్‌లో 2కే రన్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రెంజల్ మండల కేంద్రంలో 2కే రన్ నిర్వహించారు. తహశీల్దార్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరుగులో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా తహశీల్దార్




మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం. పాలకులను ఎన్నుకునే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని ఆయన సూచించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ పరుగులో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో రోడ్డు ప్రమాదం : మహిళకు గాయాలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
ఎడపల్లి మండల పరిధిలోని ఎమ్మెస్సీ ఫారం వద్ద ఆదివారం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఓ మహిళా ప్రయాణికురాలు గాయపడ్డారు. ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అకస్మాత్తుగా కుక్క అడ్డురావడంతో ఈ ప్రమాదం సంభవించింది. స్థానిక వివరాల ప్రకారం.. సదరు మహిళ తన పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, ఎమ్మెస్సీ ఫారం మలుపు వద్దకు రాగానే అకస్మాత్తుగా ఒక కుక్క వాహనానికి అడ్డం వచ్చింది. కుక్కను తప్పించబోయే క్రమంలో వాహనంపై నియంత్రణ కోల్పోయిన ఆమె ఒక్కసారిగా రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమెకు శరీరంలోని పలు భాగాల్లో గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రురాలికి ప్రాథమిక సాయం అందించి, 108 అంబులెన్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఆమెకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతున్నారు. రహదారులపై కుక్కల బెడద అధికంగా ఉందని, అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఎడపల్లిలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 25(డీడీ9 వార్త) :**
ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి అది కీలకమని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, యువత అధికారులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి



ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకుంటాం అని అందరూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఓటరుగా నమోదైన యువతకు అధికారులు గుర్తింపు కార్డులు అందజేశారు. సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న 80 ఏళ్లు పైబడిన వయోవృద్ధులను రెవెన్యూ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. యువత చైతన్యవంతులై ప్రతి ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రికెట్ అభిమానులకు క్రేజీ అప్‌డేట్.. నేడు టీ20 మ్యాచ్ టికెట్ల విక్రయం




భారత్, న్యూజిలాండ్(India vs New Zealand) మధ్య ఐదు మ్యాచుల టీ20 సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు జరిగిన రెండు మ్యాచుల్లో టీమిండియానే విజయం సాధించింది. రెండో మ్యాచ్?లో ఇషాన్ కిషన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. దీంతో 208 పరుగుల భారీ టార్గెట్?ను నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే భారత జట్టు ఛేదించింది. ఇవాళ(ఆదివారం) గువాహటి వేదికగా మూడో టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచులో గెలిచి.. సిరీస్?ను కైవసం చేసుకోవాలని భారత్ పట్టుదలగా ఉంది. ఇది ఇలా ఉంటే.. క్రికెట్ అభిమానులకు ఓ క్రేజీ అప్ డేట్ వచ్చింది. వైజాగ్ వేదికగా జరిగే మ్యాచుకు సంబంధించిన టికెట్ల విక్రయం(×అలఖు చీవష్ ్గముశ్రీఖుఅల 4ష్ట ౦20 ̄ఊషెనెవ్ ఖశ్రీవ) ప్రారంభం కానుంది.విశాఖ పట్నం వేదికగా భారత్?, న్యూజిలాండ్ మధ్య నాలుగో టీ20 మ్యాచ్? జరగనుంది. దీనికి సంబంధించి రెండో దశ టికెట్లను ఇవాళ(ఆదివారం) సాయంత్రం 5 గంటలకు విక్రయించనున్నారు. డిస్ట్రిక్ట్ యాప్? ద్వారా ఆన్?లైన్?లో టికెట్లు కొనుగోలు చేయవచ్చు. కనిష్టం ధర రూ.1,200 నుంచి గరిష్టంగా రూ.15,000 వరకు వివిధ డినామినేషన్లలో టికెట్లు అందుబాటులో ఉంటాయి. స్టేడియంలోని మొత్తం 18 స్టాండ్?లతో పాటు కార్పొరేట్? బాక్స్? టికెట్లను కూడా ఈ విడతలో విక్రయించనున్నారు. వైజాగ్ స్టేడియం మొత్తం సామర్థ్యం 27,251. ఇప్పటికే ఈ నెల 23న జరిగిన తొలి దశ విక్రయాల్లో చాలా వరకు టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. జనవరి 28న జరిగే నాలుగో మ్యాచ్? ఆడేందుకు భారత్, న్యూజిలాండ్? జట్లు ఈ నెల 26న విశాఖ చేరుకోనున్నాయి. 27న ఇరు జట్లు ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో(Vizag 2026 cricket match) ప్రాక్టీస్? చేయనున్నాయి. 28వ తేదీ రాత్రి 7 గంటలకు మ్యాచ్? ప్రారంభం కానుంది.

# ఓటమి దిశగా హైదరాబాద్



**హైదరాబాద్:** ముంబైతో రంజీ మ్యాచ్?లో హైదరాబాద్? ఓటమి దిశగా పయనిస్తోంది. ముంబై తొలి ఇన్నింగ్స్? స్కోరు 560 పరుగులకు జవాబుగా..ఓవర్?నైట్? స్కోరు 138/2తో శనివారం తొలి ఇన్నింగ్స్? కొనసాగించిన హైదరాబాద్ 267 రన్స్?కు ఆలౌటైంది. దాంతో ఫాలోఆన్?లో పడిన హైదరాబాద్ రెండో ఇన్నింగ్స్?లో మూడోరోజు ఆఖరికి 166/7 స్కోరుతో కష్టాల్లో పడింది. ముంబై తొలి ఇన్నింగ్స్ స్కోరుకు 127 రన్స్? దూరంలో ఉన్న హైదరాబాద్‌కు చేతిలో 3 వికెట్లే ఉన్నాయి.

# వామ్మో.. పసిడి ధరలు.. మరీ ఇంతలా పెరిగాయేంటి!




బంగారం, వెండి ధరలు రోజుకో కొత్త రికార్డును సృష్టిస్తున్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, బలహీనపడుతున్న రూపాయి విలువ, కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోళు వెరసి ధరలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్?లో శనివారం పసిడి, వెండి ధరలు మరోసారి భగ్గుమన్నాయి. మేలిమి బంగారం ధర రూ.3 వేల మేర, కిలో వెండి ధర రూ.5 వేల మేర పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం, హైదరాబాద్?లో ఆదివారం ఉదయం 6.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,60,260గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.1,46,900కు ఎగబాకింది. విజయవాడ, వైజాగ్ నగరాల్లో కూడా ఇదే రేటు ఉంది ఇక కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3,65,000 వద్ద తచ్చాడుతోంది. వైజాగ్, విజయవాడల్లో దాదాపు ఇదే రేటు కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీల్లో కిలో వెండి ధర అత్యల్పంగా రూ.3,35,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్?లో ప్రస్తుతం ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర రూ.4982 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 103 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరుగుతాయని కూడా మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రూ.18 వేల ఇన్వెస్ట్‌మెంట్‌తో రూ.2.5 కోట్ల లాభం..!

స్టాక్ మార్కెట్లో నేరుగా పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడని వారికి మరో ఫీచర్ మ్యూచువల్ ఫండ్. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని ప్రస్తుతం చాలా మంది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ పరిస్థితిలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా నెలకు రూ.లక్ష ఆదాయం ఎలా పొందాలో వివరంగా చూద్దాం.మ్యూచువల్ ఫండ్ పథకాలు ఎలా పని చేస్తాయి ఒక వ్యక్తి మ్యూచువల్ ఫండ్?లో పెట్టుబడి పెడితే ఆ కంపెనీలు అతను పెట్టుబడి పెట్టిన డబ్బును మరికొన్ని కంపెనీలలో పెట్టుబడి పెడతాయి. అలా పెట్టుబడి పెట్టడం ద్వారా వచ్చే లాభం మ్యూచువల్ ఫండ్ సంపాదించే లాభం. SIP ద్వారా మ్యూచువల్ ఫండ్ పథకాలలో ప్రతి నెలా కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం చాలా మందికి మంచి పెట్టుబడి అవకాశాన్ని అందిస్తుంది. దీని ప్రకారం.. ఒక వ్యక్తి మ్యూచువల్ ఫండ్ పథకంలో పెట్టుబడి పెడితే, నిర్దిష్ట సంవత్సరాల తర్వాత అతనికి మంచి మొత్తంలో లాభం లభిస్తుంది.మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు అద్భుతమైన రాబడిని ఇస్తాయని చాలా మందికి తెలిసినప్పటికీ, వాటిలో ఎలా పెట్టుబడి పెట్టాలో చాలామందికి తెలియదు. ఈ పరిస్థితిలో మీరు సరళమైన పద్ధతిని ఉపయోగించి పెట్టుబడి పెడితే, మీరు నెలకు రూ. లక్ష ఆదాయం సంపాదించవచ్చని CA నితిన్ కౌశిక్ తన శ పేజీలో పోస్ట్ చేశారు.అంటే మీరు నెలకు రూ. 18,000 వాస్థా పద్ధతిలో పెట్టుబడి పెట్టాలి. దీనిని ప్రతి సంవత్సరం 6 శాతం చొప్పున పెంచాలి. అంటే మీరు పెట్టుబడి పెట్టే మొత్తాన్ని ప్రతి సంవత్సరం 6 శాతం పెంచాలి. ఈ విధంగా మీరు వరుసగా 20 సంవత్సరాలు ఈ పద్ధతిని అనుసరించాలి. అప్పుడు, 20 సంవత్సరాల చివరి నాటికి, మీరు 2.5 కోట్ల వరకు నిధిని సృష్టించుకుంటారు. ఇందులో మీరు రూ.80 లక్షలు మాత్రమే పెట్టుబడి పెడతారు. ఈ విధంగా 20 సంవత్సరాలు క్రమపద్ధతిలో పెట్టుబడి పెట్టినందుకు ప్రతిఫలం లభిస్తుంది. మీరు ఆ కార్పస్ నుండి సంవత్సరానికి 5% ఉపసంహరించుకుంటే మీరు చాలా సంవత్సరాల పాటు రూ. 80,000- రూ. 1 లక్ష వరకు సులభంగా సంపాదించవచ్చని కౌశిక్ పేర్కొన్నాడు.

# పన్నుల తగ్గింపుపైనే ఆశలు..!

కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతోంది. ఇందుకు మరికొద్ది రోజులే సమయం ఉంది. ఆదివారమైనా సరే..ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? సిద్ధమయ్యారు. దీంతో ఎప్పటిలానే వచ్చే కేంద్ర బడ్జెట్?పైనా మదుపరులు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఆ ఆశలు ఏంటో తెలుసుకుందాం.కేంద్ర బడ్జెట్ అంటే అందరికీ కోటి ఆశలు. అందులోనూ క్యాపిటల్ మార్కెట్ మదుపరుల ఆశల గురించైతే ఇక చెప్పాల్సిన పనే లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు, పెరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తలతో సెన్సెక్స్?, నిఫ్టీ ఇప్పటికే 'బేర్?' పట్టులోకి జారుకున్నాయి. డిఫెన్సివ్? షేర్లుగా ముద్ర పడిన కంపెనీల షేర్లూ ఇప్పుడు నేలచూపులు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే కేంద్ర బడ్జెట్? (2026-27)పై మదుపరుల అంచనాలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ద్రవ్య స్థిరీకరణ ద్రవ్య స్థిరీకరణ ఎంత బలంగా ఉంటే దేశ ఆర్థిక వ్యవస్థ, క్యాపిటల్ మార్కెట్లకు అంత మంచిది.

# ఐసీసీ చురకలు.. టీ20 ప్రపంచ కప్‌నకు జట్టును ప్రకటించిన పాకిస్తాన్

ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచ కప్ 2026 సమరం ప్రారంభం కానుంది.దీనికి భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. ఈ మెగా టోర్నీ(T20 World Cup) కోసం పాకిస్తాన్ తమ జట్టును ప్రకటించింది. అయితే బంగ్లాదేశ్‌ను ప్రపంచ కప్ నుంచి తప్పించిన నేపథ్యంలో.. పాక్ కూడా అదే బాటలో నడుస్తుందని వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్?కు మద్దతు ఇచ్చిన పాక్?పై ఐసీసీ(ICC) తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేయడంతో పీసీబీ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ టోర్నీ కోసం 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. సల్మాన్ అలీ అఘా సారథ్యంలో పీసీబీ(PCB) జట్టును ప్రకటించింది. బాబర్ ఆజం, షాహిన్ అఫ్రిదీలు తిరిగి జట్టులో చోటు దక్కించుకోగా.. హారిస్ రౌఫ్?పై వేటు పడింది.బంగ్లాను టీ20




ప్రపంచ కప్ నుంచి తప్పించిన నేపథ్యంలో ఆ దేశానికి బాసటగా పాక్ కూడా టోర్నీ నుంచి వైదొలుగుతుందా అన్న చర్చ మొదలైంది. దీనిపై పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ స్పందించాడు. 'ప్రభుత్వ నిర్ణయం ప్రకారమే పీసీబీ నడుచుకుంటుంది. మా ప్రభుత్వం వద్దంటే వాళ్లు ఇంకో జట్టును ఆహ్వానించవచ్చు' అని నఖ్వీ అన్నాడు. అయితే ఈ వ్యాఖ్యలను ఐసీసీ సీరియస్?గా తీసుకుంది. ఒకవేళ పాకిస్తాన్ కూడా టీ20 ప్రపంచకప్? నుంచి వైదొలిగితే ఆ దేశ క్రికెట్‌పై తీవ్ర ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ మెగా టోర్నీ కోసం తమ జట్టును ప్రకటించింది.పాక్ జట్టు ఇదే..సల్మాన్ అలీ అఘా, అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీం అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహ్మద్, మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మిర్జా, నసీం షా, ఫర్హాన్, సయం ఆయుబ్, షాదాబ్ ఖాన్, షాహీన్ షా అఫ్రిది, ఉస్మాన్ ఖాన్, ఉస్మాన్ తారిక్

# నో ఎన్‌ఓసీ -- నో సిరీస్.. పాకిస్థాన్‌ను ఏకాకిని చేసేందుకు ఐసీసీ మాస్టర్ ప్లాన్

నఖ్వీ చేసిన ఈ వ్యాఖ్యలపై ఐసీసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా, ఒకవేళ పాకిస్థాన్ గనుక వరల్డ్ కప్?ను బహిష్కరిస్తే ఆ దేశంపై ఎన్నడూ లేని విధంగా కఠిన ఆంక్షలు విధించేందుకు ఐసీసీ సిద్ధమైంది. అవే గనుక అమలులోకి వస్తే పాకిస్థాన్ క్రికెట్ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఐసీసీ విధించాలనుకుంటున్న ప్రధాన ఆంక్షలు ఇవేద్వైపాక్షిక సిరీస్?ల రద్దు: ఇతర దేశాలతో పాకిస్థాన్ ఆడే సిరీస్?లను పూర్తిగా నిలిపివేయడం.ఆసియా కప్ నుంచి బహిష్కరణ: ఆసియా క్రికెట్ కౌన్సిల్ నుంచి పాక్?ను తొలగించడం.పీఎస్?ఎల్?కు చెక్: పాకిస్థాన్ సూపర్ లీగ్?లో ఆడే విదేశీ ఆటగాళ్లకు వారి వారి క్రికెట్ బోర్డుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ రాకుండా చూడటం. దీనివల్ల పీఎస్?ఎల్ క్రేజ్ పూర్తిగా తగ్గిపోతుంది.ఆర్థిక ఆంక్షలు: ఐసీసీ నుంచి పాకిస్థాన్?కు అందే నిధులను నిలిపివేయడం.మొహ్సిన్ నఖ్వీ ఈ




విషయంలో తన పట్టు వీడటం లేదు. బంగ్లాదేశ్ ఒక పూర్తి స్థాయి ఐసీసీ సభ్య దేశమని, పాకిస్థాన్, భారత్ జట్లకు గతంలో హైబ్రిడ్ మోడల్ వర్తింపజేసినప్పుడు, బంగ్లాదేశ్?కు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ఆయన ప్రశ్నిస్తున్నారు. అయితే ఐసీసీ మాత్రం భద్రతా కారణాలపై స్వతంత్ర సంస్థలు ఇచ్చిన నివేదికల ప్రకారం భారత్?లో ఎటువంటి ముప్పు లేదని స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆయన తిరిగి వచ్చాక పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే ఆ దేశ క్రికెట్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఒకవేళ మొండిగా ముందుకెళ్తే మాత్రం పాకిస్థాన్ క్రికెట్ కోలుకోలేని దెబ్బ తినడం ఖాయమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీ20 వరల్డ్ కప్ 2026 వేదిక వివాదం ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మెడకు చుట్టుకునేలా కనిపిస్తోంది. భారత్?లో ఆడటానికి నిరాకరించి టోర్నీ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్?కు మద్దతుగా నిలిచిన పాకిస్థాన్?కు.. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఒకవేళ పాకిస్థాన్ కూడా వరల్డ్ కప్?ను బహిష్కరిస్తే, ఆ దేశాన్ని క్రికెట్ ప్రపంచం నుంచి పూర్తిగా ఏకాకిని చేస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు తెలుస్తోంది

# ఒకే కార్డులోనే డెబిట్, క్రెడిట్ కార్డు సేవలు.. బ్యాంక్ కస్టమర్లకు రిలీఫ్.. ఇండియాలో లాంచ్..!

ప్రస్తుతం డెబిట్, క్రెడిట్ కార్డుకు రెండు వేర్వేరు కార్డులు ఉన్నాయి. డెబిట్ కార్డు సేవలు వినియోగించుకోవాలంటే ఏటీఎం కార్డు సరిపోతుంది/ సవరేటుగా ఉంటుంది. ఇక క్రెడిట్ కార్డు కోసం మరో ప్రత్యేక కార్డు ఉంటుంది. అయితే త్వరలో రెండింటికి ఒకే కార్డు రానుంది.ఇప్పటివరకు క్రెడిట్ కార్డ్ అంటే ప్రత్యేక కార్డు ఉండేది. ఇక డెబిట్ కార్డ్?కు ప్రత్యేక కార్డ్ ఉండేది. కానీ త్వరలో రెండింటికి ఒకే కార్డు రానుంది. ఈ మేరకు క్రెడిట్, డెబిట్ కార్డులు జారీ చేసే సంస్థల్లో ఒక్కటైన వీసా ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటివరకు ప్రతీ దానికి ప్రత్యేక కార్డులు ఉండటం వల్ల బ్యాంక్ కస్టమర్లకు మెయింటైన్ చేయడం కష్టమవుతుంది. పర్సు మొత్తం కార్డులతో నిండిపోతుంది. రాబోయే రోజుల్లో ఈ సమస్య తప్పనుంది. క్రెడిట్, డెబిట్ కార్డు ఉపయోగానికి క్రెడిట్ కమ్ డెబిట్ కార్డులను తీసుకురానున్నట్లు కార్డుల జారీ నెట్?వర్క్ సంస్థ వీసా వెల్లడించింది. ఇప్పటికే జపాన్?లో తీసుకురాగా.. త్వరలో భారత్?లోనూ ఈ కార్డులను జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.ఒకే కార్డు రెండింటికి.. కొంతమంది నాలుగైదు బ్యాంక్ అకౌంట్లు కలిగి ఉంటున్నారు.



దీని వల్ల నాలుగైదు డెబిట్ కార్డులు ఉంటున్నాయి. అలాగే నాలుగైదు క్రెడిట్ కార్డులను కూడా వినియోగిస్తున్నారు. దీని వల్ల అన్ని కార్డులను పర్సులో క్యారీ చేయడం కష్టమవుతుంది. దీనిని చెక్ పెట్టేందుకు వీసా ఫ్లెక్సిబుల్ క్రెడిన్షియల్ పేరుతో ఒకే కార్డులో రెండు సేవలు ఉపయోగించుకేలా కొత్త పద్ధతిని తీసుకొస్తుంది. ఈ కార్డు ద్వారా చిన్న లావాదేవీలకు డెబిట్ కార్డు, పెద్ద మొత్తాలకు క్రెడిట్ కార్డు ఉపయోగించుకునే బ్యాంకుల యాప్స్?లో సెట్టింగ్స్ పెట్టుకోవచ్చు. అలాగే ఈ కార్డును ఫారెక్స్, ప్రీపెయిడ్ కార్డు గానూ వినియోగించుకోవచ్చు. వేర్వేరు అవసరాలకు ప్రత్యేక కార్డులు వాడాల్సిన అసవరం లేకుండా ఒకే కార్డు విధానాన్ని తీసుకొచ్చినట్లు వీసా సంస్థ పేర్కొంది.త్వరలో ఇండియాలో లాంచ్ ఇప్పటికే జపాన్?లో 50 లక్షల మంది ఈ కార్డులను వాడుతుండగా.. వియాత్నంలోనూ ఇలాంటి కార్డులను వీసా ప్రవేశపెట్టింది. త్వరలో భారత్?లో కూడా ఈ కార్డులను మనం చూడవచ్చన్నమాట. ఇప్పటికే ఆర్బీఐ అనుమతి కోసం వీసా సంస్థ దరఖాస్తు చేసుకుంది. ఆర్బీఐ, ఇతర నియంత్రణ సంస్థల నుంచి అనుమతి వచ్చాక వీటిని ఇండియాలో అధికారికంగా లాంచ్ చేయనుందని తెలుస్తోంది. ఇండియాలోని బ్యాంకులతో భాగ్యస్వామ్యంతో ఈ కార్డులను తీసుకురానుంది. ఇప్పటికే దేశంలోని ప్రైవేట్ బ్యాంక్ అయిన ఇండస్ ఇండ్ ఇలాంటి కార్డులను తీసుకొచ్చింది. ఒకే కార్డుపై ముందువైపు ఒక చిప్, వెనుకవైపు మరో చిప్ ఉంటుంది. ఇరువైపులా రెండు వేర్వేరు నెంబర్లు ఉంటాయి. ఇది ఒకవైపు డెబిట్.. మరోవైపు క్రెడిట్ కార్డులా పనిచేస్తుంది వీసా కొత్తగా తీసుకొస్తున్న కార్డుల తో త్వరలో అన్ని బ్యాంకుల్లో మనం ఇలాంటి కార్డులను చూడవచ్చు.

# ఇస్రోలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల.. నెలకు రూ.2 లక్షల జీతం

అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ISRO SAC)లోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న సైంటిస్ట్? ఇంజినీర్? ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్? విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్? కింద మొత్తం 49 పోస్టులను భర్తీ చేయనుంది..బెంగుళూరు కేంద్రంగా పని చేస్తున్న భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో).. అహ్మదాబాద్?లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ISRO SAC)లోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న సైంటిస్ట్? ఇంజినీర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్? విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్? కింద మొత్తం 49 పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 23వ తేదీ నుంచి ఆన్?లైన్? విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.ఇతర వివరాలు ఈ కింద చెక్? చేసుకోవచ్చు.




.ఇస్రోలో సైంటిస్ట్?/ఇంజినీర్? (ఎస్?డీ/ఎస్?సీ) పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్?డీ లేదా ఎంఈ లేదా ఎంటెక్? లేదా ఎంఎస్సీ లేదా బీఈ/బీటెక్? లేదా బీఎస్సీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్?లో సూచించిన విధంగా సంబంధిత పని అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 2026 ఫిబ్రవరి 12వ తేదీ నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.ఈ అర్హతలు ఉన్న వారు ఎవరైనా ఆన్?లైన్? విధానంలో ఫిబ్రవరి 12, 2026వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద రూ.750 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. రాత పరీక్ష లేదా స్కిల్? టెస్ట్?, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.56,100 నుంచి రూ.2,08,700 వరకు జీతంగా చెల్లిస్తారు. ఇతర వివరాలు ఈ కింది నోటిఫికేషన్?లో చెక్? చేసుకోండి.

# వివాహం తర్వాత ఆధార్ కార్డులో భర్త పేరును ఎలా జోడించాలి?



ఆధార్ కార్డు అనేది ఏ భారతీయ పౌరుడికైనా అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. అయితే మహిళకు పెళ్లి అయిన తర్వాత అత్తారింటికి వెళ్లాక ఆధార్?లో తండ్రి పేరు స్థానంలో భర్త పేరు చేర్చడం చాలా ముఖ్యం. మరి ఈ పేరులో ఎలా యాడ్? చేయాలో తెలుసుకుందాం..ఆధార్ కార్డు అనేది ఏ భారతీయ పౌరుడికైనా అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. ఇది కొన్ని ప్రభుత్వ సంబంధిత ప్రయోజనాల కోసం అవసరం. మీరు ఇటీవల వివాహం చేసుకుని మీ భర్త పేరును మీ ఆధార్ కార్డులో చేర్చాలనుకుంటే సులభంగానే ఉంటుంది. ఇది బ్యాంక్ ఖాతా అప్?డేట్?లు, పాస్?పోర్ట్, రేషన్ కార్డ్, బీమా లేదా ఉమ్మడి ఖాతాల వంటి ప్రయోజనాల కోసం ధృవీకరణను సులభతరం చేస్తుంది.మీ ఆధార్ కార్డులో మీ భర్త పేరును జోడించడానికి వివాహ ధృవీకరణ పత్రం అత్యంత ముఖ్యమైన పత్రం. అదనంగా భార్య, మీ భర్త ఇద్దరి ఆధార్ కార్డులు అవసరం. ఎంచుకున్న ID కార్డులు కూడా అవసరం కావచ్చు. మీ ఆధార్ కార్డుకు లింక్ చేసిన మొబైల్ నంబర్ యాక్టివ్?గా ఉండాలి. మీరు UIDAI వెబ్‌సైట్‌లో చెల్లుబాటు అయ్యే, ప్రభుత్వం ఆమోదించిన పత్రాల జాబితాను చూడవచ్చు.మీ దగ్గర అవసరమైన అన్ని పత్రాలు ఉంటే మీరు UIDAI వెబ్‌సైట్‌లో అపాయింట్?మెంట్ బుక్ చేసుకోవచ్చు. దీని కోసం ముందుగా అధికారిక UIDAI వెబ్?సైట్?ను సందర్శించండి. ఇక్కడ మీరు బుక్ యాన్ అపాయింట్?మెంట్ ఆప్షన్?ను ఎంచుకుని, సమీపంలోని సపోర్ట్ సెంటర్, టైమ్ స్లాట్?ను ఎంచుకోండి. ఇప్పుడు ఇక్కడ మీరు అవసరమైన సమాచారాన్ని పూరించడం, అపాయింట్?మెంట్?ను నిర్ధారించడం వంటి కొన్ని సమాచారాన్ని పూరించమని అడుగుతారు. ఆ తర్వాత నిర్ణీత సమయంలో ఆధార్ సేవా కేంద్రానికి చేరుకుని మిగిలిన ప్రక్రియను పూర్తి చేయండి.మీరు ఆన్?లైన్ అపాయింట్?మెంట్ తీసుకోకూడదనుకుంటే, మీరు నేరుగా ఆధార్ అప్?డేట్ లేదా కరెక్షన్ ఫారమ్?ను పూరించవచ్చు. కేర్ ఆఫ్ (C/O) విభాగంలో మీ భర్త పేరును జోడించే ఎంపికను ఎంచుకోండి. అవసరమైన పత్రాలను జత చేసి బయోమెట్రిక్ ధృవీకరణ తర్వాత ఆధార్ సేవా కేంద్రానికి సమర్పించండి. మీరు ఇక్కడి నుండి అప్?డేట్ స్లిప్?ను పొందుతారు.మీ ఆధార్ కార్డులో ఈ మార్పు చేయడానికి రూ.50 రుసుము చెల్లించాలి. దానిని మీరు ఆధార్ సేవా కేంద్రంలో చెల్లించాలి. మీ భర్త పేరును మీ ఆధార్ కార్డులో చేర్చడం తప్పనిసరి కాదు. కానీ చాలా సందర్భాలలో ఇది సౌకర్యవంతంగా ఉంటుంది. ఆధార్ కార్డు అప్?డేట్? చేయడానికి 7 నుండి 15 రోజులు పట్టవచ్చు. మీరు UIDAI వెబ్?సైట్?లోని అప్?డేట్? స్టేటస్?తో తనిఖీ చేయవచ్చు.